ప్రజాశక్తి

బుధవారం 23 జులై 2025 5 శ్రీ సత్యసాయి

డివైడర్‌ను పగులకొట్టిన దృశ్యం (వృత్తంలో)

మద్యం వ్యాపారం కోసం డివైడర్ ధ్వంసం

ప్రజాశక్తి-పెనుకొండ

మద్యం దుకాణం వ్యాపారం పెంచుకోవడం కోసం ఇష్టరాజ్యంగా రోడ్డు డివైడర్‌ను తొలగించి మందుబాబుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నన ఘటన పెనుకొండలో మంగళవారం చోటు చేసుకుంది. పట్టణంలో దర్గా కూడలి వద్ద రోడ్డుకు ఇరువైపులా ఉన్న రెండు మద్యం షాపులో మధ్య ఉన్న డివైడర్‌ను ఆర్ అండ్ బి అధికారుల అనుమతుల లేకుండానే మద్యం దుకాణ యజమానులు తొలగించారు. ఒక మద్యం దుకాణం వ్యాపారం బాగా జరుగుతోందని మరొక మద్యం దుకాణం వ్యాపారం జరగడంలేదని ఈ చర్యలకు పాల్పడినట్లు సమాచారం. మద్యం దుకాణం నుండి మరో మద్యం దుకాణం రావడానికి మధ్యలో అడ్డుగా డివైడర్ ఉందని అందుకే వ్యాపారం అనుకున్న స్థాయిలో జరగడంలేదని మద్యం దుకాణ యజమానులు భావించారు. దీంతో డివైడర్‌ను తొలగించారు. ఈ స్థలానికి పది అడుగుల దూరంలోనే యూటర్న్ ఉంది. డివైడర్ తొలగించడంతో మందుబాబులు రోడ్డు దాటే సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.

డివైడర్‌ను నిర్మించకపోతే కేసు పెడతాం: ఆర్‌అండ్‌బి ఏఈ

డివైడర్ ను తొలగించడానికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని ఆర్‌అండ్‌బి ఏఈ వెంకటేశ్వర్లు తెలిపారు. డివైడర్ యధాస్థితిలో నిర్మించకపోతే కేసు పెడతామని ఆయన తెలిపారు. ఆర్ అండ్ బి రోడ్లను అనుమతులు లేకుండా ధ్వంసం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ఓటి చెరువులు..!

◆ మూడొంతులు ఖాళీయే ◆ మూడు శాతమే నీళ్లు ◆ హంద్రీనీవాపైనే ఆశలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ప్రధాన ప్రాజెక్టులన్నీ నీళ్లతో కళకళాడుతున్నాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న చెరువులన్నీ ఓటి కుండల్లా ఉన్నాయి. అత్యధిక చెరువుల్లో చుక్కనీరు లేకుండా ఖాళీగానున్నాయి. కేవలం మూడు శాతం చెరువుల్లో మాత్రమే పూర్తిస్థాయి నీళ్ల ఉన్నాయి. మూడొంతులు చెరువులు ఖాళీగానున్నాయి.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 1484 చెరువులున్నాయి. అనంతపురం జిల్లాలో 304 చెరువులు. సత్యసాయి జిల్లాలో 1180 చెరువులున్నాయి. ఇందులో అనంతపురం జిల్లాలో 304 చెరువులున్నాయి. ఇందులో 32 చెరువులు పూర్తిస్థాయి నీటి సామర్థ్యంతో నిండి ఉన్నాయి. ఎనిమిది చెరువుల్లో 75 శాతం నీళ్లున్నాయి. 26 చెరువుల్లో 50 శాతం ఉండగా, 51 చెరువుల్లో 25 శాతం నీళ్ల ఉన్నాయి. 187 చెరువుల్లో చుక్కనీరు లేదు. సత్యసాయి జిల్లాలో 1180 చెరువులున్నాయి. 13 చెరువులున్నాయి. ఏడు చెరువుల్లో 50 శాతం నిండి ఉన్నాయి. యాభై శాతం

27 చెరువుల్లో నీళ్ల ఉన్నాయి. 25 శాతం నీళ్లున్నవి 299 ఉన్నాయి. 833 చెరువుల్లో నీటి చుక్కలేదు.

నీరు కూడా మూడో వంతు నిలువ

మొత్తం నీటి నిలువ చూసుకున్నా మూడొంతులు మాత్రమే ఉంది. అనంతపురం జిల్లాలోనున్న 304 చెరువుల్లో 7.60 టిఎంసిలు నీటి నిలువ సామర్థ్యం చేసుకునేందుకు వీలుంది. ఇప్పటి వరకు చూస్తే 2.23 టిఎంసిలు నీళ్ల మాత్రమే నిలువ మొత్తం నిలువ సామర్థ్యంలో 28.65 శాతమే నీరుంది. సత్యసాయి జిల్లాలోనూ 15.19 టిఎంసిలయితే 2.76 టిఎంసిలు మాత్రమే నీరుంది. సత్యసాయి జిల్లాలో 19 శాతంలోపే నీరు నిలువ ఉంది.

హంద్రీనీవా ద్వారా ఎన్ని చెరువులకు నీరొచ్చేనా ?

ఉమ్మడి అనంతపురం జిల్లాలో చెరువులకు ఈసారి ఎన్ని చెరువులకు నీరందిస్తారన్నది చూడాల్సి ఉంది. 50 చెరువులకు ఏటా నీరు అందిస్తున్నారు. అయితే వీటిలో వేటికి ఏ రకంగా ఇస్తారన్న దానిపై స్పష్టత ఉండదు. రాజకీయ పలుకుబడి ఆధారంగానే నీళ్ల ఆయా ప్రాంతాల్లోని చెరువులకు అందిస్తున్నారన్న విమర్శ ఉంది.

కొత్తచెరువులో అరుదైన ఘటన

వర్షంలో గంధపు వాసన

వాతావరణ శాఖ నిగ్గుతేల్చాలన్న పర్యావరణ వేత్తలు

ప్రజాశక్తి కొత్తచెరువు

మండల కేంద్రమైన కొత్తచెరువులోని ఓ కాలనీలో అరుదైన ఘటన చోటు చేసుకుంది. సోమవారం సాయంత్రం కురిసిన చిన్నపాటి వర్షపు నీరులో గంధపు వాసన వచ్చింది. దీంతో ఆ ప్రాంతమంతా గంధపు వాసన వచ్చింది. ఆ ప్రాంతంలో ఓ మహిళ దోశపిండిని పిండిమరలో ఆడిస్తున్న సమయంలో దోశెపిండి రంగుమారటం గమనించింది. విషయాన్ని ఆమె చుట్టుపక్కల వారికి తెలిపింది. దీంతో ఆ ప్రాంత ప్రజలు నిశితంగా పరిశీలించారు. గంధపు రంగులో వర్షపు నీరు ఉండటాన్ని గమనించారు. ఇది వాతావరణ మార్పులో భాగంగా జరిగిందని కొందరు అభిప్రాయ పడ్డారు. విషయం తెలుసుకున్న కొంతమంది బెంగుళూరు నుంచి వచ్చి పరీక్షల నిమిత్తం గంధాన్ని సేకరించి తీసుకువెళ్లారు. దీనిపై ప్రభుత్వం, వాతావరణ శాఖ పరిశీలించి నిగ్గ తేల్చాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ సెక్రటరీ భాస్కర్ నాయుడు కోరారు.

మెరుగైన వైద్యం అందించాలి : ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

ప్రజాశక్తి - కదిరి అర్బన్

పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. వైద్యశాలలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై సూపరింటెండెంట్ విజయలక్ష్మితో పాటు కమిటీ సభ్యులతో చర్చించారు. ప్రభుత్వ వైద్యశాల ఆవరణంలో నిర్మిస్తున్న భవనాలపై ఆరా తీశారు. వైద్యం కోసం వస్తున్న రోగులకు అవసరమైన మందులతో పాటు వారు మెరుగైన చికిత్స చేయడం వైద్యుల బాధ్యత అని అన్నారు. డయాలసిస్ కేంద్రంలో రోగులకు సరైన పరుపులు దిండ్లు సరిగ్గా లేవని తమ దృష్టికి వచ్చిందని వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వైద్యానికి అవసరమైన పనిముట్లు, అభివృద్ధికి కావలసిన అవసరాలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే వాటిని సమకూర్చుతామని చెప్పారు. ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో నిర్మిస్తున్న భవనాలకు త్వరలోనే పూర్తి అయ్యేందుకు అన్ని విధాల చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి.వి.ఎస్.శర్మ , డిసిహెచ్ఎస్ మధుసూదన్, వైద్యులు హుస్సేన్, కమిటీ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

కేరళ బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహీతకు సన్మానం

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణానికి చెందిన అభిజ్ఞా నృత్యాలయం గురువు చంద్రభాను చతుర్వేదికి కేరళ బుక్ ఆఫ్ రికార్డ్స్ చోటు దక్కడంతో ఆమె చదువుకున్న బాలయేసు డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్స్ సౌరిరెడ్డి, జియావుల్లా ఖాన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. కేరళ ప్రభుత్వం తిరువనంతపురం 'రాఘవిలాసం ప్యాలెస్'లో 'అంతర్జాతీయ శాస్త్రీయ నృత్య కళా పోటీలను నిర్వహించగా ఇందులో భారత, బంగ్లాదేశ్, యూ.కె. యూయస్ దేశాలకు చెందిన 150 మంది నాట్య కళాకారులు అభిజ్ఞా నృత్యాలయం ఆధ్వర్యంలో పాల్గొన్నారు. ఇంతమంది కళాకారులకు ప్రాతినిధ్యం వహించి, వారు ఉదయం 8 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు మోహినీ అట్టం, కూచిపూడి, భరత నాట్యం, కథక్, ఒడిస్సా నృత్యాలతో అలరించారు. అందుకు కేరళ ప్రభుత్వంచే నిర్వాహకురాలైన చంద్రబాను చతుర్వేదికి ' కేరళబుక్ ఆఫ్ 'రికార్డ్'లో చోటు దక్కింది. ఇలాంటి అరుదైన రికార్డును సొంతం చేసుకున్న తమ బాలయేసు డిగ్రీ కళాశాల విద్యార్థినికి అభినందనలు తెలిపి. సన్మానించారు.

బదిలీ ఉద్యోగులకు సన్మానం

ప్రజాశక్తి - నల్లచెరువు

మండల పరిధిలోని అల్లు గుండు గ్రామ సచివాలయంలో పనిచేస్తూ బదిలీపై వెళుతున్న గ్రామ సచివాలయ సిబ్బందిని ఉపాధ్యాయుడు సూర్య శేఖర్ రెడ్డి. మాజీ సర్పంచ్ అలీ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. డిజిటల్ అసిస్టెంట్, నోవా. వెల్ఫేర్ అసిస్టెంట్ జహీర్. సర్వేర్ షేక్షా, ఎఎన్ఎం షరీఫా. ఇంజనీర్ అసిస్టెంట్ సోము శేఖర్, అగ్రికల్చర్ అసిస్టెంట్, నవీన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, ఏవో రామకృష్ణ, ఇఒఆర్‌డి శకుంతల, కార్యదర్శి నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-హిందూపురం

విద్యార్థులకు నిరంతరం చదువుపై ఏకాగ్రతను ఉంచాలని, మొబైల్ ఫోన్లకు, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు హిందూపురం పూర్వ విద్యార్థి, ఎస్పీఎఫ్(స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్) ఐజీ డాక్టర్ సీఎం త్రివిక్రమ వర్మ విద్యార్థులకు సూచించారు. మంగళవారం తాను చదువుకున్న పట్టణంలోని చిన్మయ విద్యాలయను వారి కుటుంబ సభ్యులతో మిత్రులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో తమ జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తాను చదువుకున్న తరగతి గదిలో కాసేపు పూర్వ మిత్రులతో ముచ్చటించారు. పాఠశాల ఆడిటోరియంలో 9, 10 తరగతుల విద్యార్థులతో ఆయన కాసేపు ముచ్చటించారు. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం చదువుపై శ్రద్ధ వహించాలన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి ఐపీఎస్ స్థాయికి ఎదగడం పాఠశాలకి గర్వకారణమని పాఠశాల కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లండన్‌లో తెలుగు అసోసియేషన్ వైస్ చైర్మన్ బాలాజీతో పాటు డాక్టర్ బాలాజీ, ఆదర్శ్, పాఠశాల కమిటీ, విద్యాలయ మేనేజ్మెంట్. సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఐజి త్రివిక్రమ వర్మ

రాష్ట్ర స్థాయి పోటీలకు గొట్లూరు విద్యార్థులు

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

మండల పరిధిలోని గొట్లూరు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థులు ఈనెల 20వ తేదీన అనంతపురం జూనియర్ కళాశాలలో జరిగిన బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనపర్చడంతో వారికి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం లభించిందని హెడ్మాస్టర్ జగన్నాథం ఫిజికల్ డైరెక్టర్ రమేష్ బాబు తెలిపారు. సబ్ జూనియర్ జట్టుకు 9వ తరగతిలో సాయి జాహ్నవి, జయవర్ధన్, జూనియర్ జట్టుకు 9వ తరగతిలో వినయ్, కమలాక్షి ఎంపిక అయ్యారన్నారు. సబ్ జూనియర్స్ ఆగస్టు నెలలో ప్రకాశం జిల్లాలో జరిగే పోటీలలో, జూనియర్స్ శ్రీ సత్యసాయి జిల్లాలలో జరిగే పోటీలలో అనంతపురం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని చెప్పారు. ప్రతిభా విద్యార్థులను హెడ్మాస్టరు ఫిజికల్ డైరెక్టర్ పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ, తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు అభినందించారు.

సత్యసాయి శత జయంతి వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న

రాష్ట్ర టూరిజం సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్

పెనుకొండలో గగన్‌మహల్ వద్ద అధికారులు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

సత్యసాయి శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అందుకు అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర టూరిజం సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లో సత్యసాయి 100 వ జయంతి వేడుకల నిర్వహణ సందర్భంగా ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ తో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా ఎస్పీ వి. రత్న, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజయ్ జైన్ మాట్లాడుతూ ఈ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం పండుగలా ప్రకటించిందన్నారు. రాష్ట్రం గర్వించే విధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం రోజు కనీసం 10వేల మంది, ముఖ్యమైన రోజులలో గరిష్టంగా 70వేల మంది భక్తులు పర్యాటకులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఉమ్మడి జిల్లా నుంచే కాక దేశ విదేశాల నుంచి పలు రాష్ట్రాల నుంచి భక్తులు వచ్చే అవకాశాలు ఉన్నాయని వారికి తగ్గట్టు రవాణా ఏర్పాట్లు వసతుల కల్పన ముమ్మరంగా చేయాలన్నారు. అన్ని అభివృద్ధి పనులు అక్టోబర్ 15 నాటికి పూర్తి కావాలన్నారు. భక్తుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని తాగునీరు, శానిటేషన్, మొబైల్ టాయిలెట్లు, వీధి దీపాలు వంటి ప్రాథమిక సదుపాయాలపై చర్యలు తీసుకోవాలన్నారు. పర్యావరణం పరిశుభ్రంగా ఉండేలా డస్ట్ బిల్లు, వ్యర్థాల నిర్వహణ డ్రైనేజీ వ్యవస్థలు సమర్థవంతంగా ఏర్పాటు చేయాలన్నారు. ఫుడ్ కౌంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అదనపు సిబ్బంది నియామకం ముందుగానే పరిగణలోకి తీసుకొని తగు చర్యలు తీసుకోవాలన్నారు. బెంగళూరు నుంచి పుట్టపర్తికి వచ్చే రహదారి మార్గాలను గుంతలు లేకుండా అభివృద్ధి చేయాలన్నారు. అలాగే పెనుకొండ కొత్తచెరువు మార్గంలో బ్రాహ్మణపల్లి ఎనుములపల్లి మార్గాలను యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి చేయాలన్నారు. ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ ఉండేలా అంతర్గత రింగు రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటికే అధికారులతో సమీక్షలు నిర్వహించి తగిన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే సెక్యూరిటీ ప్లాన్ ను సమగ్రంగా సిద్ధం చేస్తామన్నారు. ముఖ్యమైన ప్రాంతాలలో భద్రత ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, పటిష్టమైన పహారా, ఏర్పాట్లపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. జిల్లా ఎస్పీ రత్న మాట్లాడుతూ భద్రతాపరంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, అత్యవసర వాహనంతో పాటు సీసీటీవీ కెమెరాలు, బాడీ ఓన్ కెమెరాలు, డాగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కమ్యూనికేషన్ కోసం ప్రత్యేక కేంద్రాలు సూచిక బోర్డులు, సెంట్రల్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి క్షణక్షణం పర్యవేక్షణలో ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, పుట్టపర్తి పట్టణ సుందరీకరణతో పాటు ఇతర అభివృద్ధి పనుల కోసం రూ. 105 కోట్ల అంచనా వ్యయంతో డిపిఆర్‌ను ప్రభుత్వానికి పంపించడం జరిగిందన్నారు. అంతకుముందు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయసారథి, ట్రస్టు ప్రతినిధులు, జిల్లాస్థాయి అధికారులు సత్యసాయి భక్తుడు సామకోటి ఆదినారాయణ పాల్గొన్నారు.

పలు ప్రాంతాల పరిశీలన : బాబా జయంతి వేడుకల నిర్వహణ

రాష్ట్ర టూరిజం, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్

జిల్లాలో పలు ప్రాంతాలను పరిశీలించిన అధికారులు

ముందస్తు ఏర్పాట్లపై రాష్ట్ర టూరిజం ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ తో పాటు కలెక్టర్ టీఎస్ చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా ఎస్పీ రత్న, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి జిల్లా స్థాయి అధికారులు సత్యసాయి మందిరంతో పాటు పలు ప్రాంతాలను సందర్శించారు. హెలీ ప్యాడ్ ప్రాంతాలను సందర్శించి పలు ఆదేశాలను జారీ చేశారు. పడమటి గేటు నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు పరిశీలించారు. పడమటి గేటు వద్ద సత్యసాయి విగ్రహం ఏర్పాటుకు పలు సూచనలు చేశారు. సత్య సాయి విమానాశ్రయం దగ్గర ఉన్న జాతీయ రహదారి 44వ రోడ్డును సందర్శించి మరమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అలాగే శిల్పారామం సందర్శించి సుందరీ కరణ పనులు చేపట్టాలన్నారు. చిత్రావతి రోడ్డు సందర్శించి రోడ్డు పనులు మరమ్మతులు పూర్తి చేయాలని మొక్కలు నాటాలని బోటింగ్ ప్రాంతంలో లైటింగ్ ఏర్పాటు చేయాలని పలు సూచనలు జారీ చేశారు. నవంబర్ 22-23 జరిగే జయంతి వేడుకలలో భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

లేపాక్షి ఆలయ సందర్శన

లేపాక్షి : మండల కేంద్రంలోని దుర్గా వీరభద్ర స్వామిని స్పెషల్ చీఫ్ సెక్రటరీ, టూరిజం, కల్చర్ అజయ్ జైన్ జిల్లా కలెక్టర్ చేతన్ తో కలసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ గైడ్ ఆలయ విశిష్టతను, చరిత్రను వివరించారు. జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సౌజన్య లక్ష్మి, టూరిజం మేనేజర్ ప్రతాప్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ కుమార్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు

గన్ మహల్ పరిసర ప్రాంతాల పరిశీలన

పెనుకొండ : విజయనగర సామ్రాజ్య కాలంలో నిర్మించిన గగన్ మహల్ రాజ భవనాన్ని రాష్ట్ర పర్యాటక, పురావస్తు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ మంగళవారం సందర్శించారు. ఈసందర్భంగా పర్యాటకపరంగా రాజభవనాన్ని పరిసర ప్రదేశాలను అభివృద్ధి చేయడం పై కలెక్టర్ చేతన్, చరిత్రకారుడు మైనా స్వామితో చర్చించారు. గగన్ మహల్ ను వివాహాల వేడుకలకు వేదికగా డెస్టినేషన్ వెడ్డింగ్ ప్రదేశంగా మార్చడానికి, పర్యాటకులు సందర్శించడానికి వీలుగా చర్యలు చేపట్టాలని చరిత్రకారుడు మైనా స్వామి విజ్ఞప్తి చేశారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి పెనుకొండను పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి అన్ని చర్యలు చేపడతామని అజయ్ జైన్ చెప్పారు. పురావస్తు శాఖ అధికారి స్వామి నాయక్ గగనమహల్ ప్రత్యేకతలను వివరించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ ఆర్డీవో ఆనంద్ కుమార్, తహశీల్దార్ స్వాతి, పంచాయతీరాజ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిలో నాగేంద్రుడి శిల వద్ద అధికారులు

'ఉపాధి' అవినీతిపై విచారణ జరిపించాలి : వ్యకాసం

ప్రజాశక్తి - కదిరి టౌన్

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకంలో చోటు చేసుకున్న అవినీతి పై విజిలెన్స్ విచారణ జరిపించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి కదిరప్ప డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతిమండలం, ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవినీతి మూడు పూలు ఆరు కాయలుగా జరుగుతుందన్నారు. అధికార పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. పనులకు సంబంధించి నకిలీ మస్టర్లలో నకిలీ బిల్లులు వేసి నిధులు దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ఈ అవినీతిపై తక్షణమే విజిలెన్స్ శాఖ ద్వారా విచారణ జరిపి, నిజమైన ఉపాధి కూలీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే, జిల్లాలో ఉపాధి కూలీల పక్షాన పోరాడతామని హెచ్చరించారు.

బెల్ట్‌షాపులను అరికట్టండి

ప్రజాశక్తి - నంబులపూలకుంట

మండలంలో బెల్ట్‌షాపులు అధికమయ్యాయని వాటిని అరికట్టాలని మహిళాసంఘాల సభ్యులు కోరుతున్నారు. ఈ మేరకు మండలకేంద్రంలోని తిమ్మాంబ మహిళా సంఘ సభ్యులు శాంతమ్మ రాధమ్మ తదితరులు తమ సమస్యను విలేకరులకు మంగళవారం వివరించారు. ఇబ్బడి ముబ్బడిగా బెల్ట్‌షాపులు కొనసాగిస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. తమ గ్రామంలోని పలువురు మద్యానికి బానిసై తమ ఇళ్లను గుల్ల చేస్తున్నారన్నారు. సంఘాలలో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించలేక పోతున్నారన్నారు. పిల్లలు చదువులను కూడా చదివించలేకపోతున్నారని చెప్పారు. గిరిజన తండాలలో నాటు సారా తయారు కేంద్రాలు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండలంలో నాటుసారా తయారీ, బెల్ట్‌షాపుల నిర్వహణను అరికట్టాలని కోరుతున్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

గర్భిణులకు భోజన సౌకర్యం

ప్రజాశక్తి-సోమందేపల్లి

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం తొగటవీర క్షత్రియ సంఘం అధ్యక్షులు సిసి హరిదాస్ ఆధ్వర్యంలో గర్భిణులకు పౌష్టికాహారంతో కూడిన భోజన సౌకర్యాన్ని కల్పించారు. మండల కేంద్రంలోని తొగట, పద్మశాలి, దేవాంగ కులస్తులు ప్రతినెల మూడవ మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు అందులో భాగంగా మంగళవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ఎల్ఐసి కృష్ణమూర్తి అనసూయ దంపతుల కుటుంబం ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఓంకార్, సిబ్బంది రవీంద్ర, కులస్తులు ఎగువెంటి రామాంజి, రంగన గంగాధర్, గోపాల్, మహీంద్రా, నరసింహులు, హరి, ఈశ్వర్ దామోదర్ ,తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి- బత్తలపల్లి

బత్తలపల్లి మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో స్వీపర్ గా విధులు నిర్వర్తిస్తున్న బోయ నర్సమ్మ భర్త బోయ ముసలప్ప మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జడ్పిటిసి కోటి సుధా,బత్తలపల్లి మేజర్ పంచాయతీ ఉపసర్పంచి కోటి గోపీనాథ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. బాధితులకు రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు.

పరిసరాల పరిశుభ్రతపై కేంద్ర బృందం పరిశీలన

ప్రజాశక్తి - ఓబుళదేవర చెరువు

మండల పరిధిలోని గౌనిపల్లి అంగన్వాడీ కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిశాల పరిశుభ్రతను సెంట్రల్ టీం అకాడమీ మేనేజ్మెంట్ స్టడీస్ కే .రామాంజనేయులు ఎంపీడీవో శివరాం ప్రసాద్ రెడ్డి పరిశీలించారు. విద్యార్థుల వాడే మరుగుదొడ్లు, బాత్రూం పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం గురించి విద్యార్థిని అడిగితెలుసుకున్నారు. పాఠశాల పరిశుభ్రతపై ,విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ అంజినప్ప, సర్పంచి వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున, ఎస్బిఎం జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసులు, మండల కోఆర్డినేటర్ ఎం. రమణ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ ఆక్కులప్ప, రమణ, అంగనవాడీలు షమీం, ధనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉద్యోగులకు సన్మానం

ప్రజాశక్తి - ఓబుళదేవర చెరువు

మండల పరిధిలోని అల్లాపల్లి గ్రామపంచాయతీనుంచి బదిలీ అయిన సచివాలయ ఉద్యోగులను మంగళవారం సన్మానించారు. బదిలీ అయిన డిజిటల్ అసిస్టెంట్ జనార్ధన్, వెల్ఫేర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, మహిళా పోలీస్ ధనలక్ష్మి, హార్టికల్చర్ అసిస్టెంట్ బాబ్జాన్ సర్వేర్ అశోక్ కుమార్‌కు పూలమాలలు వేసి శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున, సర్పంచి వెంకటరమణ, ఈవోఆర్డీ అంజినప్ప , అల్లాపల్లి సొసైటీ అధ్యక్షుడు బోయపల్లి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష

ప్రజాశక్తి - బత్తలపల్లి

ప్రభుత్వం చేపడుతున్న వివిధ పథకాలపై గ్రామ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులతో. అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నరసింహనాయుడు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీ-4 సర్వేలో బంగారు కుటుంబాలకు మార్గదర్శకుల ద్వారా లబ్ధి, బయోమెట్రిక్ హాజరు. తల్లికి వందనం. సిటిజన్ ఈ-కేవైసీ రిపోర్టు, మనమిత్ర, ఐవిఆర్ఎస్ కాల్స్, స్వచ్ఛంద్ర- స్వర్ణాంధ్ర. ప్లాంటేషన్ తదితర అంశాల ప్రగతిపై చర్చించారు. ఈ సమావేశంలో పరిపాలన అధికారి శ్రీనివాసులు, ఉప మండల పరిషత్తు అభివృద్ధి అధికారి క్రిష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే ధ్యేయం

ప్రజాశక్తి - మడకశిర టౌన్

పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని అందుకోసం ప్రతిష్టాత్మకంగా పి - 4 కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మునిసిపల్ చైర్మన్ నరసింరాజు పేర్కొన్నారు. మడకశిరలోని ఒకటి, మూడు, నాలుగు, ఎనిమిది వార్డులలో జరిగిన వార్డు సభల్లో ఆయనతో పాటు మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఛైర్‌పర్సన్ ప్రభావతి, మేనేజర్ సచివాలయం నోడల్ ఆఫీసర్ , మున్సిపల్ పాల్గొన్నారు,း.

పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి - లేపాక్షి

మండలం పరిధిలో ని చోళసముద్రం మరియు బిసలమనేపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీలత పంటసాగుపై రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రములో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాలక్క, నాయకులు, గ్రామ రైతులు, ఏఈవో అమరేష్ రెడ్డి,ఇన్సూరెన్సు కంపెనీ ప్రతినిధి పాల్గొన్నారు.

రొద్దం : రైతులు మొక్కజొన్న పంటలో సస్యరక్షణ చర్యల చేపట్టాలని ఏవో రాజేష్ అన్నారు. మండలం లోని రొద్దం 1 రైతు భరోసా కేంద్రం లో మంగళవారం వ్యవసాయ అనుబంధ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోందికార్యక్రమం నిర్వషించారు.ఏ ఓ మాట్లాడుతూ పంటసాగో మెళకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌సి ఏవో, చైతన్య సాయి, మండలం వ్యవసాయ అధికారి, రాజేష్, ఎంపిఇఒ జాఫర్ నాయకులు సుబ్బరత్నమ్మ, నారప్ప, చంద్రమౌళి, అశ్వర్థనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె తాత్కాలిక వాయిదా..

ప్రభుత్వ హామీ సంతృప్తికరంగా లేదు
స్పందించకపోతే ఉద్యమం ఉధృతం
సిఐటియు జిల్లా అధ్యక్షులు జడ్‌పి. శ్రీనివాసులు

సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న జెడ్‌పి. శ్రీనివాసులు

పెనుకొండలో సమ్మెలో పాల్గొన్న నాయకులు, కార్మికులు

ప్రజాశక్తి- హిందూపురం

మున్సిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికులు న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న సమ్మెను తాత్కలికంగా వాయిదా వేస్తున్నామని సిఐటియు జిల్లా అధ్యక్షులు జడ్‌పి శ్రీనివాసులు చెప్పారు.కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం హిందూపురంలో 7వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా కార్మికులు వంట వార్పు చేసి, మున్సిపల్ కార్యాలయం ఎదుట రహదారిలో భోజనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు ప్రభుత్వనికి వ్యతిరేకంగా నినదాలు చేశారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి జడ్ పి శ్రీనివాసులు మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం 124 జీవో ద్వారా మున్సిపల్ కార్మికులకు వేతనాలు రూ.3,500 వేతనం పెంచుతున్నట్లు ప్రకటించిందన్నారు. ఇది కార్మికులకు సంతృప్తిగా లేదన్నారు. ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయంగా, తమకు అనుకూలంగా ఉన్న సంఘాలతో మాట్లాడుకొని, తక్కువ వేతనాలు పెంచడాన్ని సిఐటియుగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తూ, ఆగస్టు 5,6,7 తేదీలలో విజయవాడ కేంద్రంలో నిరవధిక దీక్షలు చేపడతామని అన్నారు. వంట వార్పుకు సహకరించిన చారుకీర్తి, లైఫ్ వరల్డ్ చారిటబుల్ కన్వీనర్ ఉదయ్ కుమార్, లేపాక్షి వైస్ ఎంపిపి అంజన రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ రాము, ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిన్ ఫెడరేషన్ అధ్యక్షులు మల్లికార్జున, జగదీష్, కోశాదికారి ఆనంద్, నాయకులు రామచంద్ర, బాబయ్య, మూర్తి, శంకరా, చంద్రశేఖర్, కుమార్, బాలాజీ, చంద్ర, మూర్తి, కవితమ్మ, గంగ రత్నమ్మ, శోభమ్మ, ఓబులమ్మతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

పుట్టపర్తి క్రైం : మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు గత పది రోజులుగా చేపట్టిన సమ్మెను తాత్కాలికంగా ఈనెల 30కి రాష్ట్ర కమిటీ వాయిదా వేసిందనిమున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 12 గంటల వరకు మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టిన కార్మికులకు రాష్ట్ర కమిటీ నుంచి తగిన సమాచారం వచ్చిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం తాము డిమాండ్ చేసిన సమస్యలను పరిష్కరించకుండా కేవలం 15వేల రూపాయల వేతనం తీసుకుంటున్న కార్మికులకు రూ. 18500, రూ. 18500 తీసుకుంటున్న వారికి రూ. 21,500, నూ. 21500 తీసుకునే వారికి 24500 రూపాయలు మాత్రమే పెంపుదల చేస్తూ 124 జీవోను విడుదల చేసిందన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణతో చర్చలు జరిపిన రాష్ట్ర కమిటీ నాయకులు తాము కోరుకున్న విధంగా జీవో 36 ను అమలు చేయాలని, సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, ఇతర డిమాండ్లను ఆయన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. అయితే మంత్రి ఈనెల 30 వరకు సమయం ఇవ్వాలని ఆ లోపల తాను ముఖ్యమంత్రి దృష్టికి క్యాబినెట్ దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇచ్చినందున రాష్ట్ర నాయకులు తాత్కాలికంగా సమ్మె 30వ తేదీకి వాయిదా వేస్తూ సమాచారం ఇచ్చారన్నారు. 30వ తేదీ తమ డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించకుంటే తిరిగి సమ్మెలోకి పోవడం జరుగుతుందన్నారు. తాము చేపట్టిన 10 రోజులు జరిగిన ఈ సమ్మెకు మద్దతు ఇచ్చిన వివిధ పార్టీల నాయకులకు, పట్టణ ప్రజలకు, పారిశుధ్యకార్మికులకు, మీడియా ప్రతినిధులు, తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కార్మికులు రమణ, రామదాసు, రమేష్, సద్దాం హుస్సేన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : కార్మికుల సమస్యలు సత్వరం పరిష్కరించాలని సిఐటియు, రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఇంజనీరింగ్ కార్మికులతో కలిసి నిరసన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పెంచిన వేతనాలు సంతృప్తికరంగా లేవన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కార్మికులకు వర్తించే విధంగా చూడాలని కోరారు. వేతనాలు రూ. 21వేలు చేసి ఉద్యోగం పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బాబావలి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి, సిఐటియు నాయకులు తిప్పన్న, నరసింహ ఆనంద్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చిన్న వెంకటేష్ ,నరసింహ, వెంకటేష్, చలపతి ,జబ్బర్, సాయి, ఖాదర్, నాగమ్మ, నరసమ్మ, లక్ష్మీదేవి, అశ్వర్థప్ప, సూరి, చంద్ర పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్ : రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఔట్ సోర్సింగ్ ఇంజినీరింగ్ సెక్షన్ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు ధర్మవరం మున్సిపల్ ఇంజినీరింగ్ సెక్షన్ యూనియన్ అధ్యక్షులు బొగ్గ నాగరాజు, సెక్రటరీ జయకృష్ణ, సలహా దారులు యోగేష్, గాలి శీనా, కాటమయ్య,కేశవ నారాయణ. జిల్లా ఉపాధ్యక్షులు అనీల్, సీఐటీయూ మండల కన్వీనర్ రమణ, కో కన్వీనర్ అయూబ్ ఖాన్ తెలిపారు.

సమావేశంలోమాట్లాడుతున్న పుట్టపర్తి నాయకులు

హిందూపురంలో నాయకులు, కార్మికుల వంటావార్పు

కామ్రేడ్ అచ్యుతానందన్ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

కామ్రేడ్ అచ్యుతానంద్ చిత్రపటానికి నాయకుల నివాళి

ప్రజాశక్తి - కదిరి టౌన్

కేరళ మాజీ ముఖ్యమంత్రి సిపిఎం పూర్వ పొలిట్ బ్యూరో సభ్యులు అచ్యుతానందన్ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిఎల్ నరసింహులు అన్నారు.కామ్రేడ్ వి.ఎస్.అచ్యుతానందన్ మృతికి సంతాపంగా మంగళవారం కదిరి పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిఎల్ నరసింహులు మాట్లాడుతూ" అచ్చుతానందన్" వామపక్ష ఉద్యమంలో, అత్యున్నత నాయకుల్లో ఒకరన్నారు. ఆయన మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటు అన్నారు. అచ్చుతానందన్ స్ఫూర్తితో రాబోయే రోజుల్లో ప్రజా ఉద్యమాలను బలపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కదిరి ప్రాంతీయ కార్యదర్శి జగన్మోహన్, నాయకులు రామ్మోహన్, సాంబశివ, బాబ్ జాన్, శివప్రసాద్,సుధాకర్ రెడ్డి, గంగులప్ప, నారాయణ, తిరుపాల్, రఫీ, ఉదయ్ కుమార్, సుధాకర్, హసింతాజ్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి క్రైమ్ : కమ్యూనిస్టు యోధుడు, కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ మృతికి ఇంజనీరింగ్, పారిశుధ్య కార్మికులు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం ముందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, అచ్యుతానందన్ మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు రామయ్య, పెద్దన్న, నాగార్జున, నరసింహులు, గోవిందు, రమణ, రమేష్, గణేష్, రామదాసు, సద్దాం హుస్సేన్, సాయినాథ్ రెడ్డి, సాయి నాయక్ తదితర మహిళా కార్మికులు పాల్గొన్నారు.

సోమందేపల్లి. : కామ్రేడ్ అచ్యుతానందన్ మృతికమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు ఈఎస్ వెంకటేష్ పేర్కొన్నారు. సోమందేపల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాయకుల ఆధ్వర్యంలో అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు యోధుడు కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ జీవనశైలి సామాజిక న్యాయం పట్ల నిబద్ధత కల నాయకుడని అన్నారు. ఆయన మృతి పార్టీకి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రంగప్ప, హనుమయ్య, లక్ష్మీనారాయణ, రవి, మాబు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

అంకిత భావంతో విద్యాబోధన చేయాలి

ప్రజాశక్తి - బుక్కపట్నం

ఉపాధ్యాయులు అంకిత భావంతో విద్యాబోధన చేయాలని ఎంఈవోలు గోపాల నాయక్, బాబు మోహన్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని నార్సింపల్లి పాఠశాల విధులు నిర్వర్తిస్తూ ఉద్యోగోన్నతిపై వెళుతున్న చంద్రశేఖర్, సత్యనారాయణ రెడ్డి, బదిలీ అయిన సుధాకర్, ఓబుల్ పతినిసన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావం విద్యా బోధన చేసి విద్యార్థులను ఉన్నత శిఖరాలు అధిరోహించేలా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, శ్రీరాములు, నాగానందం, గోపాల్ రెడ్డి, ప్రమీలమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి

ధర్మవరం రూరల్: ధర్మవరం వ్యవసాయ మార్కెట్‌యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తామని ఛైర్‌పర్సన్ అంబటి అరుణశ్రీ, వైస్ చైర్మన్ ఎం.అయ్యప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు మంగళవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో మహేష్‌ను కెలిసి మార్కెట్ యార్డ్ స్థితిగతులను వివరించారు. మార్కెట్ యార్డు గత ఐదు సంవత్సరాలుగా దాదాపు రూ. 56 లక్షలు ఆదాయాన్ని కోల్పోయిందన్నారు. ఆ ఆదాయాన్నిరాబట్టుకునే విధంగా చట్టపరంగా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేకాకుండా మార్కెట్ యార్డులో ఆదాయాన్ని పెంచుకోవడానికి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణము చేపట్టదలిచామని వివరించారు. అందుకు చట్టబద్ధంగా ప్రభుత్వం ద్వారా తీసుకోవలసిన చర్యలపై ఆర్డీవోతో వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబటి సతీష్, మార్కెట్ యార్డ్ కార్యదర్శి నాగేంద్ర కుమార్ పాల్గొన్నారు.

వందశాతం అక్షరాస్యతే లక్ష్యం : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

జిల్లాలో వందశాతం అక్ష్యరాస్యతే లక్ష్యంగా పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ లో విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లాలో రెండవ విడత ఉల్లాస్ కార్యక్రమం నిర్వహణపై జిల్లా స్థాయి అధికారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2025-26 సంవత్సరానికి జిల్లాలో 93, 886 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఈ ఉల్లాస్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అన్నారు. జిల్లాలో చేపట్టిన వయోజన అక్షరాస్యత కార్యక్రమం విజయవంతం అయిందన్నారు. 1595 మంది స్వచ్ఛంద ఉపాధ్యాయుల సహకారంతో బోధన తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. ఇప్పటికే సాధించిన ఈ పురోగతిపై రాష్ట్ర ప్రభుత్వం అక్షర ఆంధ్ర అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. దీని ద్వారా 2029 నాటికి రాష్ట్రం మొత్తం అక్షరాస్యత సాధించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వామా, మెప్మా, సంస్థల సహకారం కీలకమన్నారు. ఈనెల 26 లోపు ఒక్కొక్క వాలంటీర్ ఉపాధ్యాయునికి 10 మంది నిరక్షరాస్యులను జతచేసి సమగ్ర నివేదికలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్యాశాఖ డిడి ఎస్. వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో శివశంకర్, డ్వామా పీడీ విజయేంద్రప్రసాద్, ఐసిడిఎస్ పీడీ శ్రీదేవి, డీఈవో కిష్టప్ప, నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి తెలిపారు. మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని బడే నాయక్ తండాలో ఆమె పర్యటించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం అభివృద్ధి గురించి కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ వార్డు కౌన్సిలర్ జయప్ప, కన్వీనర్ రామాంజనేయులు, సామ కోటి ఆదినారాయణ, ప్రతిభ కార్యకర్తలు తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



పార్టీలోకి చేరిన వారితో చిలకం మధుసూదన్‌రెడ్డి

జనసేనలో పలువురు చేరిక

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి సమక్షంలో మంగళవారం ధర్మవరం మండలం, తుమ్మల గ్రామానికి చెందిన 50 కుటుంబాలు జనసేన పార్టీలోకి చేరాయి. ఈ సందర్భంగా చిలక మధుసూదన్ రెడ్డి పార్టీలో చేరిన వారికి జనసేన కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన ఎం.నారాయణమ్మ, ఎం.శ్వేత, జి.జయమ్మ, జి.నవీన్ కుమార్ రెడ్డి, ఎం..చెన్నారెడ్డి, ఎం.నారాయణరెడ్డి,నాగేంద్ర,రాజశేఖర్, బి.నారాయణస్వామి, శ్రీనివాసులు, అశోక్ మధుసూదన,గణేష్, వరదరాజులు తదితరులు జనసేన పార్టీలోకి చేరారు.

దాడిలో గాయపడిన వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి - గాండ్లపెంట

మండల పరిధిలోని మల్ల మీద పల్లి పంచాయతీలోని బనాన్ చెరువు పల్లికి చెందిన ఎం సరస్వతి (80) మంగళవారం మృతి చెందింది. పది రోజుల కిందట పి సోమశేఖర్ అనే వ్యక్తి వృద్ధురాలి తలకు కట్టెతో కొట్టడంతో తీవ్రంగా గాయపడింది. అనంతపురంలో చికిత్స అనంతరం స్వగ్రామానికి వచ్చిన సరస్వతి మంగళశారం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న కదిరి రూరల్ సిఐ నాగేంద్ర, ఇన్‌ఛార్జి ఎస్ఐ వలిబాషా గ్రామానికి వెళ్లి వివరాలు సేకరించారు. దాడికి పాల్పడిన అదే గ్రామానికి చెందిన పి సోమశేఖర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ చెప్పారు.

పంచాయతీ రోడ్డు ధ్వంసంపై కేసు

ప్రజాశక్తి - కొత్తచెరువు

మండల పరిధిలోని ఇరగంపల్లి గ్రామం నుంచి తలమర్లకు వెళ్లే పంచాయతీరాజ్ రహదారిని ధ్వంసం చేసినందుకు గాను కేసు నమోదు చేసినట్లు కొత్తచెరువు సీఐ మారుతి శంకర్ తెలిపారు. కొత్తచెరువు మండలం ఇరగంపల్లి నుంచి తలమర్ల గ్రామం వరకు నాబార్డ్ నిధుల ద్వారా తారు రోడ్డు వేస్తుండగా దానిని ఇరగంపల్లి గ్రామానికి చెందిన అంకే ఆంజనేయులు, నాగభూషణ, వెంకటనారాయణ వెంకట రాముడు అనే రైతులు దాదాపు 250 మీటర్ల పొడవున్న మట్టి, మెటల్ తొలగించినట్లు కాంట్రాక్టర్ రమణారెడ్డి ఫిర్యాదు చేశాడన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి - గుడిబండ

మండలంలోని మోరుబగల్ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ బూత్ ఇంచార్జ్ నాగరాజు భార్య అరుణ రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. ద్విచక్ర వాహనం నుంచి ప్రమాదవశాత్తు కిందపడి తలకు బలమైన దెబ్బలు తగలడంతో ఆమెను మడకశిర ప్రభుత్వాసుపత్రికి తీసుకెళుతుండగా మార్గమధ్యలో మృతిచెందింది. విషయం తెలుసుకున్న మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు.

హాస్టల్ వార్డన్లు చిత్తశుద్ధితో పని చేయాలి

ప్రజాశక్తి - పరిగి

హాస్టళ్లలో విద్యార్థులకు అందించే వసతి సౌకర్యాలలో కానీ పోషక విలువలతో కూడిన భోజన విషయంలో కానీ నిబద్ధతతో పనిచేయాలని తహశీల్దార్ హసీనా సుల్తానా హాస్టల్ వార్డెన్లను హెచ్చరించారు. మంగళవారం పరిగి మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ సాంఘిక సంక్షేమ హాస్టళ్లను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌కు నీరు సరఫరా అవుతున్న నీటి ట్యాంకులను పరిశీలించారు. మరుగుదొడ్లను పరిశీలించి ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచే విధంగా సిబ్బంది పని చేయాలన్నారు.హాస్టళ్లకు తాగునీటి సరఫరా లేకపోవడం వారు ప్రైవేటు వ్యక్తుల నుండి నీటిని కొనుగోలు చేయడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. టెస్టింగ్ చేసిన నీటిని మాత్రమే విద్యార్థులకు పంపిణీ చేసే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సిద్దేశ్వర, వీఆర్వో సుధాకర్ ఉన్నారు.

జాతీయస్థాయిలో అధ్యాపకుడి ప్రతిభ

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పట్టణానికి చెందిన సీనియర్ అధ్యాపకులు ఏటి రవి జాతీయస్థాయిలో నిర్వహించిన యూజీసీ-నెట్ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి నెట్ పరీక్షలో ఏటి రవి 86శాతం ఉత్తీర్ణత సాధించారు. జాతీయస్థాయి పరీక్షలో రవి ఉత్తమ ప్రతిభ కనబరచడం పట్ల స్థానిక బాలయేసు, బాలాజీ, సప్తగిరి కళాశాలల ప్రిన్సిపాళ్లు బలరామిరెడ్డి, వీరభద్రప్ప, నారాయణరెడ్డి తదితర అధ్యాపకులు రవిని అభినందించారు.

ప్రతి పైసా అభివృద్ధికే వినియోగిస్తాం

ఃప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పురపాలక సంఘ అభివృద్ధి కోసం వచ్చే నిధులను దుర్వినియోగం కాకుండా చూస్తు, ప్రతి పైసాను పట్టణ అభివృద్ధి కోసం వినియోగిస్తామని మున్సిపల్ ఛైర్మన్ డిఇ రమేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో పలువురు సభ్యులు నిధులు దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఆయన స్పందించారు. మంగళవారం చైర్మన్ తన చాంబర్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రభుత్వం నుండి మంజూరైన ఎటువంటి నిధులు అయినా దుర్వినియోగం కాకుండా సక్రమమంగా వినియోగించి ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను చేస్తామన్నారు. సోమవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో 38 వార్డుల్లో నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం కోసం రూ.80లక్షలు ఉపయోగిస్తు అజెండాలో పొందుపరిచి, ఆమోదం తీసుకోవడం జరిగింది. మరో రూ.70లక్షలు ఇతర పనుల కోసం వినియోగిస్తు తీర్మానం చేయడంతో పాటు వాడుకునే వెసులుబాటు అందించాలని కలెక్టర్ లేఖ రాయాలని కౌన్సిల్లో తీర్మానం చేస్తు కౌన్సిల్ సభ్యుల దృష్టికి తీసుకువచ్చామన్నారు.